W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

21-08-2025





## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 20 (మహా):** బుధవారం ఉదయం 08.15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకుంది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక (ఫస్ట్ వార్నింగ్) జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు .

05



## ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, శ్రేణులతో కలిసి భారతరత్న, భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

03



## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.




# గోదా వర్రీ

## భద్రాద్రి వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

- 24 గంటలూ అధికారులతో టచ్ లో మంత్రులు పొంగులేటి, తుమ్మల
- క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్, ఎస్ పి
- తాలిపేరు ప్రాజెక్ట్ 5 గేట్లు, కిన్నెరసాని ఒక గేట్ ఓపెన్ చేసి నీరు విడుదల
- రహదారులపై గోదావరి ప్రవాహం... స్థంభించిన రాకపోకలు

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయి 48 అడుగులు దాటి ప్రవహిస్తుంది. బుధవారం ఉదయం 8.15 గంటలకు గోదావరి 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రి 10 గంటలకు 48 అడుగులకు పెరగడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువనున్న కడెం, శ్రీరామ సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. అలాగే గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి నదులు ఉప్పొంగి గోదావరికి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి బాగా పెరిగింది. భద్రాచలం వద్ద గోదావరి 50 అడుగుల వరకూ పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

### కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

లోతట్టు గ్రామాల ప్రజలకు విపత్తు సమయంలో సహకారం అందించేందుకు జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో 08744-241950,9392919743 వాట్సాప్, భద్రాచలం ఐటీడిఏ కార్యాలయంలో 7995268352, భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ లో 08743-2324444, 9347910737 వాట్సాప్ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

### 2022 లో గోదావరి వరదలు పరిశీలిస్తే...

2022 లో భద్రాచలం వద్ద గోదావరి 71.3 అడుగులు వచ్చింది.జిల్లాలోని 80 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి.16 వేల నివాసాలు మునిగిపోగా, 22 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.11 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.


FOLLOW: @ANNTELUGU
21-08-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# జిఎంకు వినతి పత్రం అందించిన ఎంపీ



కారేపల్లి, మహా: కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డు నుండి డోర్నకల్ జంక్షన్ మధ్యలో నడిచే రైళ్ళను పునరుద్ధరించాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే జీఎం కు లేఖ రాశారు. కారేపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి వచ్చిన ఎంపీ రఘురాంరెడ్డి కి రైల్వే సమస్యలను దృష్టికి తీసుకొచ్చారు. కరోనా సమయంలో డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయగా కరోనా తర్వాత కాజీపేట మణుగూరు, డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను ఐదు సంవత్సరాలు పూర్తయినా నేటికి పునరుద్ధరించలేదని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న మిగతా రైళ్లకు కూడా రైల్వే శాఖ పోచారం, గాంధీపురం, చీమలపాడు, తడికలపూడి, బేతంపూడి స్టేషన్ల లో హాల్టింగ్ తీసివేసిందని ఆ స్టేషన్లలో రైళ్ల హాల్టింగ్ ఇవ్వాలని సురేందర్ రెడ్డి ఎంపీకి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు డోర్నకల్ జంక్షన్ మధ్యలో ఉన్న అన్ని స్టేషన్లలో అన్ని రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని రైల్వే జిఎంకు లేఖ రాశారు. మాదారం రోడ్డులో కారేపల్లి నుండి ఇల్లందు, గాంధీపురం వద్ద గల గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, భద్రాచలం రోడ్డు నుండి తిరుపతి కి ప్రతిరోజు ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలుస్తానని ఎంపీ తెలిపారని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి తెలిపారు. రైల్వే సమస్యలపై స్పందించిన ఎంపీ కి సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి కృతజ్ఞలు తెలిపారు.

## పీహెచ్సీలో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు




**జూలూరుపాడు, ఆగస్టు 20, (మహా):** జిల్లా కలెక్టర్ ఆదేశానుశారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు నేటి నుండి ఈనెల 30వ తారీకు వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. మండలంలోని తొమ్మిది సబ్ సెంటర్స్ పరిధిలోని గ్రామాల్లో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో ఎక్స్రే, రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీబీ అనుమానిత కేసులను అదునాతన ఎక్స్రే మిసన్ ద్వారా ఎక్స్రే తీసి, వెంటనే రోగ నిర్ధారణ చెయ్యనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలను టెక్నిషన్ సాయి కృష్ణ, ఐసీటీసీ బృందం బానోతు రాహుల్, శరత్ లు నిర్వహిస్తారని తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎం రామకృష్ణ, సిహెచ్ఓ రత్న కుమార్, హెచ్ఎస్ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**జూలూరుపాడు, ఆగస్టు 20,(మహా):** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదనరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి సుపరిపాలన అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ఈ దేశంలో సమాచార, సాంకేతిక రంగాలను అన్ని ప్రాంతాలకు అభివృద్ధి చేశారని, అతి చిన్న వయసులో భారత దేశానికి ప్రధాని అయ్యారని గుర్తు చేశారు. ప్రజా సేవలో భాగంగా 1991లో తమిళనాడు రాష్ట్రం పెరుంబదూర్ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో, ఎల్టిటి తీవ్రవాదుల దాడిలో దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు అర్పించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, నున్న రంగారావు, రామిశెట్టి రాంబాబు, కొండెం జోగారావు, అచ్చయ్య, మాచినేని సత్యనారాయణ, చంద్రా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలకే ఓటు కల్పించిన ఘనత రాజీవ్‌దే





**సత్తుపల్లి,ఆగస్టు 20: మహా:** సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కీర్తిశేషులు రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ప్రధముడిగా తల్లి ఇందిరాగాంధీ మరణం అనంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి తన విశేష సేవలు భారత ప్రజలకు అందించారని అన్నారు. ప్రభుత్వాల ఎన్నికలో యువతను భాగస్వామ్యం చేస్తూ 20 సంవత్సరాలకు ఓటు హక్కు నియమాన్ని మారుస్తా 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశానికి సేవలందించిన నాయకులను పార్టీలకు అతీతంగా గౌరవించడం దేశ పౌరులుగా మన కనీస బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చలగుళ్ల నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, బీసీ సంఘ నాయకులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడు బస్సును పున ప్రారంభించాలని వినతి

**కారేపల్లి, మహా :** ఖమ్మం నుండి వయా ఊట్కూరు మీదుగా కారేపల్లి మండల కేంద్రంలోని గాదెపాడుకు ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి ,మాణిక్యారం, రూప్లా తండ ,గుడి తండా, ఎర్రబోడు, గ్రామాల నుండి వయా ఊటుకూరు, కామేపల్లి గ్రామాల మీదుగా ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిని కలుపుతూ వెళ్లే గాదెపాడు బస్సును ఆర్టీసీ అధికారులు పది రోజుల క్రితం నిలిపివేశారు. ఈ గ్రామాల నుండి అనునిత్యం ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇంకా ఎంతో మంది ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రానికి తమ తమ పనుల నిమిత్తం వెళుతుంటారు. ఉదయం ఒకసారి గాదెపాడు వచ్చి, తిరిగి వెళ్లే ఈ బస్సు, సాయంత్రం ఐదున్నర గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి ఏడు గంటలకు గాదెపాడు చేరుకొని తిరిగి రాత్రి ఖమ్మం వెళ్ళిపోతుంది. అయితే ఉదయం వేళ తమ పనులు చక్కబెట్టుకొని, రాత్రివేళ తిరిగి బస్సుకు వచ్చే ప్రయాణికులు తమ గ్రామాలకు బస్సు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాలకు ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో, ఉన్న ఒకటి అరకొరా ఆటోలు సైతం సమయానికి రాకపోవడంతో ముఖ్యంగా ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడిన ఆసుపత్రికి వెళ్లాల్సిన వృద్ధుల ,రోగుల, స్త్రీల సమస్యలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, గాదెపాడు వయా ఊటుకూరు బస్సును తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు.




## తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తనిఖీ



**కారేపల్లి, మహా:** సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ నరేందర్‌రావు తనిఖీ చేపట్టారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న నీటిలో క్లోరిన్ ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి ఆయన క్లోరిన్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ఆయన మాట్లాడుతూ తాగునీటిలో క్లోరిన్ స్థాయిలు సరిగ్గా ఉండటం ద్వారా మాత్రమే నీటివల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. ప్రతి గ్రామంలో సిబ్బంది నిరంతరం నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చూడాలని సూచించారు. ఇంటిలో ఉన్నా నీటి ట్యాంకులను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో విధిగా మంచినీటిని కాచి చల్లార్చినవి తాగాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల ఎంపీడీవో గా పీ.శ్రీనివాస్ నియమితులైనారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఆర్‌డీవో కార్యాలయంలో పని చేస్తున్న పీ.శ్రీనివాస్ బదిలీపై సింగరేణి ఎంపీడీవో గా వచ్చారు. సింగరేణి ఎంపీడీవో కార్యాలయంలో ప్రస్తుతం ఇంచార్జ్ ఎంపీడీవో అయిన ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ నుండి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌కు కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం ఫలికారు. ఈసందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా కఅషి చేస్తానన్నారు. సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారం, సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసరమైతే 100కు ఫోన్ చేయండి: ఎస్పీ రోహిత్




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 20 (మహా):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## ఎన్నికల్లో పోటీ లేని భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దు ప్రతిపాదన

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 20 (మహా):** ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరు సంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 29 ఎం ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ వివరించారు. ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం -1951 లోని సెక్షన్ 29 ఎ క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**తిరుమలాయపాలెం,మహా:** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం మాజీ సర్పంచ్ బానోత్ అనిల్ మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ..నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మదర్ , షేక్ సైదా, షేక్ నజీర్, షేక్ యాకూబ్ ,షేక్ సైదా మహమ్మద్ వలి ,షేక్ మదర్, సయ్యద్ అక్రమ్, షేక్ నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు

## చట్టం ప్రకారమే న్యాయంగా వైద్య సేవలు అందించాలి

**ఖమ్మం, మహా:** వైద్య ఆరోగ్యశాఖలో వైద్యం సేవలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం చెపుతున్న రూల్స్, ఆమెండ్మెంట్స్, నిబంధనల ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్లకు ప్రగతి మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ఓరిఎంటేషన్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. డాక్టర్లు ఎంతో నిపుణులైనప్పటికినీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి.ఆక్ట్, ఎం.టి.పి.ఆక్ట్, ఐ.వి.ఎఫ్, సరోగసి నియమాలు, నిబంధనలు పాటిస్తూనే నాణ్యమైన సేవలు అందించాలని, ప్రజల నుంచి ప్రతీసారి విజ్ఞాపణలు వస్తున్నాయని, తెల్వక కొందరు, తెలిసీ కూడా కొందరు పాటించాల్సిన పద్ధతులను పక్కకు పెట్టి వ్యవహారిస్తున్నారని, అలా కాకుండా చట్టాలు చెప్తున్న నియమాలను, నిబంధనలను పాటిస్తూ పరదర్శకంగా వుండాలని, ట్రైన్డ్ ఆసుపత్రి స్టాఫ్ ఉండాలని, ఆసుపత్రి పరిసరాలు బాగుండాలని, వాటర్, ఫైర్ సేఫ్టీ మెజర్స్, ఆసుపత్రి పార్కింగ్ నియమాలు తప్పక పాటించాలని, తప్పానోసారిగా అందరు రిజిస్ట్రేషన్ చేయించుకొని హాస్పటల్స్ రన్నింగ్ చేయాలనీ, రాష్ట్రంలో ఖమ్మం పేరు ఎవరు చెడకొట్టవద్దని, ఆడపిల్లలను రక్షించే బాధ్యతను అందరం తీసుకుందామని, వైద్యశాఖ అధికారులతో పాటు మీకు కూడా వైద్యశాఖ సేవల చట్టాలపై ఓరియేంటేషన్ అవసరమని స్టేట్ ట్రైనర్లతో ఇప్పిస్తున్నామని, రికార్డులు, రిజిస్టర్లు, ఆన్లైన్, ఆఫ్లైన్ రిపోర్ట్స్ సరిగ్గా సబ్మిట్ చేయాలనీ, ఏమైనా ప్రాబ్లమ్స్ వుంటే చెప్పండని డాక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్లను అడిగారు. ఇద్దరు డాక్టర్లు తమ సమస్యలను, అనుమానాలను అడిగారు. అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ డాక్టర్లు పాటించాల్సిన చట్ట నిబంధనలు, నియమాలు, పద్ధతులు వివరించి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకటరమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. , ఐ. ఎం. ఏ. జిల్లా అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణ రావు, స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు , రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డి.పి.ఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డి.డి.ఎం. నాగరాజు, డి.ఎస్.ఓ. వేణు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పనుల జాతర




**జూలూరుపాడు, ఆగస్టు 20, (మహా):** ఈనెల 22న 'పనుల జాతర' 2025 కార్యక్రమాన్ని కమిషనర్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ తాళ్లూరి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖలు 2025-26 సంవత్సరంలో చేపట్టిన, చేపట్టబోయే పనుల వివరాలను గ్రామ సభల ద్వారా తెలియపరుస్తారు. అదేవిధంగా కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం గుండ్లరేవు, కొత్తూరు, రామచంద్రాపురం, సూరారం, వినోబానగర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



**చింతకాని,మహా:** చింతకాని మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. చింతకాని మండలం బీజేపీ అధ్యక్షుడు గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నెల్లూరు కోటేశ్వరరావు రిబ్బేన్ కట్ చేసి,బీజేపీ జెండా ఆవిష్కరించారు. బిజెపి పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, ప్రభారీ మందడపు సుబ్బారావు, సీనియర్ నాయకులు మదినేని వెంకటేశ్వర్లు, అనగాని రామారావు, కొరిపెలి శ్రీను, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బక్క సత్యనారాయణ, చింతల కృష్ణ, పులి ప్రవీణ్, యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, నాయకులు బూత్ అధ్యక్షులు బల్లి పిచ్చారావు,బుర్ర శ్రీను, పరిచగాని ఎల్లయ్య, నరసింహారావు, వేముల ఎల్లయ్య, నర్సంశెట్టి కృష్ణారావు, బుర్ర శ్రీను, దేశిన్ని గోపాలరావు,ముత్తయ్య, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడల కుటుంబాన్ని పార్టీ అండగా ఉండాలి



**కారేపల్లి, మహా:** తెలంగాణ మలిదశ ఉద్యమానికి సింగరేణి మండలం తరపున నాయకత్వం వహించిన నాయకుడు జడల వెంకటేశ్వర్లు అని తెలంగాణ ఉద్యమకారులు భూక్యా చందు నాయక్,గుగులోత్ జుంకీలాల్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ సింగరేణి మండలంలో మలిదశ ఉద్యమానికి దారి చూపిన నాయకుడు జడల అని, టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి బిఆర్ఎస్ వరకు సుదీర్ఘకాలం పార్టీకి సేవ చేసిన నిబద్ధత గల నాయకుడు జడల వెంకటేశ్వర్లు అని అన్నారు టిఆర్ఎస్ జెండాను మోసిన క్రమంలో ఎన్నో రకాల అవరోధాలు ఎదురైనా పార్టీ జెండాను జడల వెంకటేశ్వర్లు వీడలేదని తెలిపారు. తక్షణమే పార్టీ పెద్దలు స్పందించి చెడల కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు, తగిన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన డిపిఓ



**బోనకల్ మహా:** బోనకల్ మండల కేంద్రంలో పర్యటించిన ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆర్ ఎస్ ఆశాలత. డిపిఓ వెంబడి ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి, కోలా రాజేశ్వరి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలైన మంద రామలక్ష్మి భర్త అశోక్కు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గాలలో ఇల్లు నిర్మించుకోవాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇటుక ఇనుము ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు మాత్రమే అదనంగా ఒక రూపాయి తీసుకున్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంపీఓ సుబ్రహ్మణ్య శాస్త్రి,గ్రామ కార్యదర్శి కోల రాజేశ్వరికి తెలియజేశారు.గ్రామ కార్యదర్శి కోలా రాజేశ్వరి వివరణ ఇస్తూ బోనకల్ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు 31 శాంక్షన్ అయ్యాయని, అందులో 9 బేస్మెంట్ లెవెల్ కంప్లీట్ చేశారని ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి,పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు.అధికారుల మంద నాగరాజు,ఎస్.కె దస్తగిరి పాల్గొన్నారు.

# 22న కొత్త పనులకు శ్రీకారం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 20 (మహా):** పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు అనగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన గ్రామీణ్ మరియు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అలాగే గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో రాష్ట్ర మొత్తంలో పనులను ప్రారంభించడానికి' పనుల జాతర– 2025' అని ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఆర్ డి ఓ విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్తి అయిన పనులు ప్రారంభోత్సవం మరియు కొత్త పనులకు భూమి పూజ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, యం. యల్. ఏలు, యం.యల్.సిలు పాల్గొంటారని ఆమె తెలిపారు. 'పనుల జాతర–2025' లో భాగంగా 22 న కొత్త పనులను ప్రారంభించడానికి ప్రతిపాదనలు పూర్తయ్యాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీ భవనాలు, అంగని వాడి భవనాలు



చెక్ డ్యాములు, ఫారం పాండ్లు, ఊట కుంటలు గ్రామీణ మౌళిక వసతులు మొదలగు పనులు, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ్ ద్వారా ప్లాస్టిక్ వేస్ట్ మెనేజ్మెంట్ యూనిట్, సగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, అంగన్వాడి టాయిలెట్లు, 'ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా 'పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుండ్లు, కోళ్ళ ఫారాలు 'పొలం బాటలు 'నర్సరీల పెంపకం, 'జలనిధి పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం సి ఆర్ ఆర్/ ఎం ఆర్ ఆర్ నిధులతో పనులు ప్రారంభించడానికి ప్రతిపాదించనైనది. వ్యక్తిగత ఆస్తుల కల్పన వనుల మంజూరీ ఉత్తర్వులను సమావేశంలో లబ్దిదారులకు అందిస్తారని విద్యాచందన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 3,878 పనులకు గానూ రూ .35.55. కోట్ల నిధులలో ఈ ప్రతిపాదించిన పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ పనులు ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించి మార్చ్ 2026 చివరి నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా నిర్ణయించడమైందని ఆమె తెలిపారు. జిల్లాలోని ఉపాధి హామీ వేతనదారులందరూ పనుల జాతర–2025' కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తి చేసిన వారికి ఎక్కువ పనిదినాలు చేసిన దివ్యాంగులకు, పారిశుధ్య కార్మికులను, మల్టీ వర్సన్ వర్కర్స్ ఎం పి డబ్ల్యు సన్మానిస్తారని డి ఆర్ డి ఓ విద్యాచందన తెలిపారు.

## ఉత్తమ ఎంపీడీఓ యర్రయ్యకు ఘన సన్మానం




**నేలకొండపల్లి, ఆగస్టు ఆగస్టు 20 మహా:** స్థానిక ఎంపీడీఓ యం.యర్రయ్య జిల్లా ఉత్తమ ఎంపీడీఓ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన కు ఘన సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవా కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడారు...మండలం ను అన్ని రంగాలలో ఆదర్శంగా పాలన సాగించేలా చర్యలు తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ, నాగరాజు,సీనియర్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,సోమనబోయిన సాయి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ నమోదు తప్పనిసరి



**నేలకొండపల్లి, ఆగస్టు 20 మహా:** గణేష్ మండపాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు తెలంగాణ పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ నందు, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తప్పనిసరిగా ధరఖాస్తు చేసుకోవాలని, గణేష్ నిర్వహణ కమిటీలకు నేలకొండపల్లి ఎస్ఐపి సంతోష్ సూచించారు. ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతి మలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వహణ కమిటీలదేనని అన్నారు. మండపాల్లో, శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను పెట్టకూడదని తెలిపారు. ఈ నిబంధనలను గణేష్ ఉత్సవ కమిటీలన్నీ పాటించాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వందకు ఫోన్ చేసి, సమాచారం తెలిపి పోలీస్ సహకారం తీసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 20 మహా:** ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు స్థానికులు కృషి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు కోరారు. మండలంలోని మంగాపురంతండాలో చేతన్ ఫౌండేషన్ మరియు నాను నాయక్ లు సంయుక్తంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు మరియు నోట్ బుక్స్ ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.... ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో బడులలో సౌకర్యాలు కల్పిస్తుందని. కార్పొరేటర్ స్థాయిలో ప్రభుత్వ బడిలో విద్యను అందిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల స్థానికులు కూడా సహకరించాలని కోరారు.... ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు యం. సురేష్, రషీద్, స్థానిక ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు వెంగళరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





## యూరియా అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**నేలకొండపల్లి, ఆగస్టు 20 మహా:** యూరియా అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ యం. సతీష్ అన్నారు. బుధవారం నేలకొండపల్లి రైతు వేదిక నందు నేలకొండపల్లి ఎస్సై సంతోష్ తో కలిసి ఎరువుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...... యూరియా ఇతర మందులకు, బస్తాలకు లింకుపెట్టి అమ్మ వద్దని హెచ్చరించారు. యూరియాను పక్కదారి పట్టిస్తే సహించబోమని ఎంతటి వారినైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాని అందించాలని తెలిపారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, రైతులకు అమ్మిన రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.. అనంతరం మండల కేంద్రంలో ఎరువుల దుకాణాల రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు...ఈ సమవేశంలో మండల వ్యవసాయ అధికారిని యం. రాధ, ఏఈవోలు అరవింద్, ధాత్రి, ఎరువులు డీలార్లు రాధకృష్ణమూర్తి, వేంకటేశ్వర్లు, రామరావు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**కారేపల్లి, మహా:** ఎవరైనా మద్యం సేవించి పోలీస్ స్టేషన్ కు వస్తే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి ఎస్సై బి.గోపి అన్నారు.ఈ మేరకు మండలంలోని విశ్వనాథ్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన పాలెపు వీరభద్రం మంగళవారం మధ్యాహ్నం సమయంలో కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద మద్యం సేవించి పోలీస్ స్టేషన్ బయట పురుగుమందుల డబ్బా తీసుకొని తాగడానికి ప్రయత్నించారన్నారు.ఈ విషయమై పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సంఘటన జరిగిన దృష్ట్యా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో చట్టం ని ఉల్లంఘించి పరుగు మందు తాగడానికి ప్రయత్నించిన మద్యం సేవించి వచ్చి న్యూసెన్ స చేసినచట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోపి తెలిపారు .



# గోదా వర్రీ




**మహా భద్రాచలం:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయి 48 అడుగులు దాటి ప్రవహిస్తుంది. బుధవారం ఉదయం 8.15 గంటలకు గోదావరి 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రి 10 గంటలకు 48 అడుగులకు పెరగడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువనున్న కడెం, శ్రీరామ సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. అలాగే గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి నదులు ఉప్పొంగి గోదావరికి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి బాగా పెరిగింది. భద్రాచలం వద్ద గోదావరి 50 అడుగుల వరకూ పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. కాగా ఎటువంటి విపత్తు నైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. బుధవారం ఎస్ పి రోహిత్ రాజ్ తో కలిసి కలెక్టర్ భద్రాచలం, దుమ్ముగూడెంలో పర్యటించి గోదావరి ఉధృతిని పర్యవేక్షించారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగవద్దని, అధికారులకు సహకరించి ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు.ఇదిలా ఉండగా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ ఐదు గేట్లు ఎత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి వదిలారు. కిన్నెరసాని ప్రాజెక్ట్ ఒక గేట్ ఓపెన్ చేసి 3 వేల క్యూసెక్కుల నీటిని కిన్నెరసాని నదిలోకి వదిలారు.గోదావరి ఉధృతితో ఎప్పుడు తమ గ్రామాలు ముంపుకు గురవుతాయో అని లోతట్టు గ్రామాల ప్రజలు నిద్ర పోకుండా గడుపుతున్నారు.

## అప్రమత్తం చేస్తున్న మంత్రులు

భద్రాచలం నియోజకవర్గంలో ఎక్కువగా జూలై నెలలో వరదలు సంబవిస్తుంటాయు. కానీ ఈ సారి ఆగష్టు నెలలో వరదలు రావడం, భారీ వర్షాలు వలన పెద్ద ఎత్తున వరద నీరు గోదావరికి వచ్చి చేరడంతో, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో 24 గంటలు టచ్ లో ఉండి ఫోన్ ద్వారా సమీక్షిస్తున్నారు. ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా అధికారులు అలర్ట్ గా ఉండాలని సూచించారు. లోతట్టు గ్రామాల ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, అవసరం అయితే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లి అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు.విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, డి డి ఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

## స్థంభించిన రాకపోకలు

భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి ప్రవహిస్తుండటంతో భద్రాచలం ఏజెన్సీలో రహదారుల పైన గోదావరి ప్రవహిస్తుంది. భద్రాచలం నుండి దుమ్ముగూడెం వెళ్లే దారిలో రహదారిపైకి గోదావరి నీరు ప్రవహిస్తుండటంతో దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజీడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయు. భద్రాచలం నుండి ఆంధ్ర లోని కూనవరం వెళ్లే రహదారి మొరుమూరు వద్ద రహదారి పైకి వరద నీరు చేరుకోవడంతో కూనవరం, వి ఆర్ పురం మండలాలకు రవాణా నిలిచిపోయింది. అలాగే చింతూరు మండలానికి కూడా రాకపోకలు స్తంభించాయు.

## కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

లోతట్టు గ్రామాల ప్రజలకు విపత్తు సమయంలో సహకారం అందించేందుకు జిల్లా వ్యాప్తంగా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో 08744-241950,9392919743 వాట్సాప్, భద్రాచలం ఐ టీ డి ఏ కార్యాలయంలో 7995268352,భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ లో 08743-2324444,9347910737 వాట్సాప్ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## పునరావాస కేంద్రాలు రెడీ

భద్రాచలం వద్ద గోదావరి గోదావరి మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకోవడంతో పాటు, భారీ వర్షాలు కురిస్తే పట్టణంలో పలు కాలనీలు ముంపుకు గురవుతాయు. ముంపు కాలనీల ప్రజలకోసం పట్టణంలోని నన్నపనేని ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దనున్న హైస్కూల్, సి ఆర్ ఓ ఆఫీస్ పైన పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచారు. అలాగే దుమ్ముగూడెం మండలంలో సున్నం బట్టి, పర్ణశాల, తూరుబాక, కాశీనగరం, గంగోలు, దుమ్ముగూడెం గ్రామాలు ముంపునకు గురవుతాయు. రెండు, మూడు ప్రమాద హెచ్చరిక స్థాయిలో గోదావరి ప్రవహించినప్పుడు ఆయా గ్రామాల వారిని మండలంలోని లక్ష్మీనగరం, కే. రేగుబల్లి ఆశ్రమ పాఠశాల, మంగు భాయు బాడవ, నర్సాపురం, ఆర్లగూడెం లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు నిర్వాసితులను తరలిస్తారు. చర్ల మండలంలో 55 అడుగులకు గోదావరి చేరుకుంటే దండుపేట, జి పి పల్లి, కుదునూరు, దేవరపల్లి, లింగాపురం గ్రామాలు ముంపుకు గురవుతాయు. ఈ గ్రామాల ప్రజలను రాళ్లగూడెం ఎమ్ పి పి పాఠశాల, జి పి పల్లి ఎమ్ పి పి పాఠశాల, కుదునూరు ఎమ్ పి పి పాఠశాల లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

### 2022 లో గోదావరి వరదలు పరిశీలిస్తే...

**2022 లో భద్రాచలం వద్ద గోదావరి 71.3 అడుగులు వచ్చింది.జిల్లాలోని 80 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయు.16 వేల నివాసాలు మునిగిపోగా, 22 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.11 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.**



# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, శ్రేణులతో కలిసి భారతరత్న, భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దార్శనికనేత రాజీవ్ గాంధీ ఆయన దేశ భవిష్యత్తు పై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపే ఎన్నో విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఐటి కమ్యూనికేషన్స్ పరిశోధన ఆర్థిక విద్య పంచాయతీరాజ్ పరిపాలన ఎన్నికల ఇతర అన్ని రంగాల్లోనూ రీజనల్ నేతగా పలు సంస్కరణలు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారు ఆయన వేసిన బీజాలు మహా వృక్షాలుగా మారే ఆ ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. పిన్న వయస్సు లో 40కే దేశంలో అత్యున్నతమైన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన రాజీవ్ గాంధీ ఐదేళ్ల పాలనలో దేశ అభివృద్ధికి పునాదులు వేశారు మూస పద్ధతుల్లో కాకుండా ఆధునికమైన దృక్పథంతో నిర్ణయాలు తీసుకున్న ఆయన ఆలోచనలు నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తాయి ఆధునిక యుగంలో ప్రపంచంలో పోటీపడేలా 21వ శతాబ్దంలో దేశాన్ని నూతన పదంలో నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతోనే నేడు మనం అగ్రదేశాల వరుసన నిలబడ్డాం రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ 1984 లోక్ సభ ఎన్నికల్లో సాధించిన 414 స్థానాలు రికార్డు ఇప్పటికీ చిరస్థాయిగానే నిలిచిపోయాయి. దేశ ప్రజలు ఎంతో నమ్మకంతో అందించిన భారీ విజయాన్ని ఆయన ప్రజల ఆశయాల కోసమే అంకితం చేశారు.. దేశం ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి కారణం నాడు రాజీవ్ గాంధీ సాంకేతిక రంగానికి పెద్దపేట వేయడమే ఆయన ఐటి టెలికాం రంగంలో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకుంటూ కంప్యూటర్ల వ్యవస్థకు నాంది పలికారు.. నాడు సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రాజీవ్ గాంధీ 1984లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్తో టెలిఫోన్ రంగంలో ఊహించని మార్పులు వచ్చి ఎస్.టి.డి, పిసిఓ, వ్యవస్థలు దేశాల్లోనే సామాన్య ప్రజలకు అందుబాటులకు వచ్చాయి..

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కార్పొరేటర్

**ఖమ్మం, ఆగస్టు 20, మహా:** ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న 44 వ డివిజన్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, వ్యాపార రంగంపై 44 వ డివిజన్ కార్పొరేటర్ దృష్టి పెట్టారని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 44 వ డివిజన్ డాల్ఫిన్ ల్యాబ్ , పాత సీపీఎం ఆఫీస్, బాలాజీ నగర్ ప్రాంతంలో టూ టౌన్ బృందం డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో తీవ్రంగా నిర్లక్ష్యం ధోరణి తో కార్పొరేటర్ వ్యవహార శైలి వుంది అని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షాలకు సీపీఎం పాత ఆఫీస్ ఏరియాలో మురుగు నీరు బయటకు వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే కనీసం సరియైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో కార్పొరేటర్ పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని ఆరోపించారు. 10 సంవత్సరాలుగా పదవి లో వుండి డాల్ఫిన్ ల్యాబ్ ఏరియాలో నూతన సైడ్ డ్రైనేజీ కూడా కట్టించ లేదు అని విమర్శించారు. బాలాజీ నగర్ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు వున్నాయి అని వాటి నుంచి వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ లో కలవకుండా తగిన ప్రణాళిక కార్పొరేటర్ చేయలేకపోయారు అని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే ఆ డివిజన్ ప్రజలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. రాబోయే కాలంలో 44 వ డివిజన్ ప్రజా సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు

